MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day

# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు



మంగళవారం 21-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

### వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటుతోనే

# రైతుల ఆదాయం పెరుగుతుంది

### గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

- ఖమ్మంలో మరిన్ని అగ్రో ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహం
- విలువ ఆధారిత వ్యవసాయంతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి
- కొణిజెర్లను పారిశ్రామిక మండలంగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు 10 లక్షల ఎకరాలకు విస్తరణే లక్ష్యం
- దేశంలో తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్
- ప్రతి 10 వేల ఎకరాలకు ఒక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు లక్ష్యం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:**

వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే రైతుల ఆదాయం స్థిరంగా పెరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.లిఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్మించిన గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్‌పర్సన్ నాదిర్ బి. గోద్రెజ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్, వైరా

మిగతా 2లో



## లోపల డొల్ల...నాణ్యత కల్ల..

- మూడెండ్లకే బయటపడ్డ పాలకవీడు కస్తూరిబా విద్యాలయ భవన నాణ్యతలోపం
- పెచ్చులు ఉడిపడుతున్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయ భవనం.
- నాణ్యత లోపం.... మూడెండ్లకే ఊడుతున్న పెచ్చులు
- రూ.3.50 లక్షలతో నిర్మించిన భవనం మూడు సంవత్సరాలలోనే పెచ్చులు...
- నాసిరకం సిమెంట్ ఇసుకతో నిర్మించడంతో ప్రమాదంలో పాఠశాల..
- ఎప్పుడు పెచ్చులు ఉడిపడతాయో అన్న భయంతో విద్యార్థులు..
- అధికారులు ముడుపులు తీసుకొని నాసిరకంగా నిర్మించారని ఆరోపిస్తున్న మండల ప్రజలు...
- భవన నిర్మాణ నాణ్యతపై ప్రజల సందేహం...
- ఉన్నతాధికారులు సందర్శించాలని ప్రజల అభ్యర్థన
- నాణ్యత లోపంగా నిర్మించిన భవనం పది కాలాలు ఉండేనా అంటూ ప్రజల అనుమానం
- నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

5లో

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ

- ఎల్-నినోపై ముందస్తు సమీక్ష, నీటి సంరక్షణకు ప్రాధాన్యం
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి, అన్ని శాఖల సమన్వయంతో కార్యాచరణ
- రైతులకు విస్తృత అవగాహన, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కంటింజెన్సీ ప్లాన్ ఆవిష్కరణ, 'జలసిరి' పోస్టర్ల విడుదల
- వర్షాభావాన్ని ఎదుర్కొనే చర్యలు, ఎల్-నినో ప్రభావం తగ్గింపే లక్ష్యం
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి వివేక్ వెంకటస్వామి

5లో



# వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటుతోనే రైతుల ఆదాయం పెరుగుతుంది.

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఫ్యాక్టరీలోని ఉత్పత్తి విభాగాలు, ఆయిల్ పామ్ గెలల ప్రాసెసింగ్ యూనిట్లు, నాణ్యత నియంత్రణ వ్యవస్థను పరిశీలించి సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యవసాయానికి చిరునామాగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు హెవీ వాటర్ ప్లాంట్, థర్మల్ పవర్ స్టేషన్, నవభారత్ వంటి పరిశ్రమలు ఉండేవని, జిల్లా పునర్విభజన తర్వాత ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడుతోందన్నారు. పాలేరు జలాశయం, నాగార్జునసాగర్ ఎడమ కాలువ, వైరా రిజర్వాయర్ ఈ ప్రాంత రైతాంగానికి జీవనాధారమన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల సాగు వైపు మళ్లడం అవసరమన్నారు. ఈ అంశాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సమగ్రంగా వివరించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు నాలుగు సంవత్సరాల కాలంలో ఎకరాకు సుమారు రూ. 52 వేల వరకు ప్రోత్సాహకాన్ని అందిస్తోందని తెలిపారు. సూపర్ ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఆయిల్ పామ్ సాగు నిలకడైన దిగుబడిని అందిస్తుందని చెప్పారు. దేశంలో వంటనూనెల అవసరం ఎక్కువగా ఉన్నదని, దేశీయ ఉత్పత్తి 12 మిలియన్ టన్నులకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ టన్నుల వంటనూనె దిగుమతుల కోసం రూ. 1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని స్పష్టం చేశారు. 1991-92లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సుమారు 15 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశ అవసరాలకు అనుగుణంగా దానిని 70 లక్షల ఎకరాలకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. 2023లో టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ. 12 వేలుగా ఉండగా ప్రస్తుతం సుమారు రూ. 23 వేలకు చేరడం రైతులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. వంట నూనెతో పాటు సౌందర్య సాధనాల పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను కూడా ఆయిల్ పామ్ ద్వారా అందించవచ్చని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఈ సమీకృత పరిశ్రమ ఏర్పాటవడం రైతులకు, యువతకు వరంగా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ పరిశ్రమ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం కృషి చేశారని ప్రత్యేకంగా అభినందించారు. గోద్రెజ్ యాజమాన్యం, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ పరిశ్రమకు అవసరమైన రహదారి మౌలిక సదుపాయాలను టీజీఐఐసీ ద్వారా త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో మరిన్ని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పడి రైతులు పండించే పంటలకు స్థానికంగానే విలువ ఆధారిత ఉత్పత్తులు తయారయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. దీని వల్ల రైతుల ఆదాయం పెరగడంతో పాటు స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ సమీకృత ప్రాజెక్టులో సీడ్ గార్డెన్, మిల్లింగ్ యూనిట్, రిఫైనరీ వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు కావడం విశేషమన్నారు. భవిష్యత్తులో ఆయిల్ పామ్ విత్తనాల కోసం ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. 113 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ సమీకృత పరిశ్రమ గంటకు 60 నుంచి 120 టన్నుల గెలలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. గోద్రెజ్ సంస్థ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, మిర్చి, పత్తి, వరి ఆధారిత పరిశ్రమలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని సంస్థను కోరారు. రైతులు వాణిజ్య పంటలు, విలువ ఆధారిత వ్యవసాయంపై దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి (+జాఖా) సుమారు రూ. 17 లక్షల కోట్లు ఉండగా, వ్యవసాయ రంగం వాటా కేవలం 15 శాతం మాత్రమే ఉండటం రైతుల ఆర్థిక పరిస్థితిని సూచిస్తోందన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే వాణిజ్య పంటలు, విలువ ఆధారిత పరిశ్రమలే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. ఇటీవల తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ. 9 వేల కోట్ల పెట్టుబడి సాయం జమ చేశామనితెలిపారు. నాగార్జునసాగర్, కృష్ణా జలాలు, సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్, ఎన్నూరు--రాజీవ్ లింక్ కాలువల ద్వారా లభించే నీటిని వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో ఉద్యాన పంటల సాగును మరింత విస్తరించాలని సూచించారు. లికొజిజెర్ల మండలం భవిష్యత్తులో రాష్ట్రం లోనే ప్రముఖ పారిశ్రామిక మండలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న సీడ్ గార్డెన్ ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాలు అందించే స్థాయికి ఈ కేంద్రం ఎదగాలని ఆకాంక్షించారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలపై ప్రతి గ్రామంలో రైతులతో చర్చలు నిర్వహించి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ ఆయిల్ పామ్ గెలల కొనుగోలు లో రైతులకు భాగస్వామిగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ఆయిల్ పామ్ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసే అవకాశాలు మరింత విస్తరించాయన్నారు. దేశంలోనే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పరిమితమైన ఆయిల్ పామ్ సాగు, నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, రానున్న 2 నుంచి 3 సంవత్సరాల్లో దానిని 10 లక్షల ఎకరాలకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. దేశం వంటనూనెల్లో స్వయం సమృద్ధి సాధించాలంటే సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవసరమని చెప్పారు. ప్రస్తుతం దేశంలోని ఆయిల్ పామ్ సాగులో దాదాపు 90 శాతం తెలుగు రాష్ట్రాల నుంచే జరుగుతోందన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు మూడు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు పనిచేస్తుండగా, గోద్రెజ్ ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ నాలుగో ఫ్యాక్టరీ అని తెలిపారు.

# లోపల డొల్ల...నాణ్యత కల్ల..

**క్రైమ్ మిర్రర్ , పాలకవీడు :** ఏదైనా పక్కా భవనం పదికాలాల పాటు పటిష్ఠంగా ఉండేలా నిర్మిస్తారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తారు. ప్రభుత్వ భవన నిర్మాణ పనుల్లో దీన్ని అనుసరించాలి.కానీ అధికారులు పట్టించుకోలేదనడానికి సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని చూస్తే డొల్లతనం తెలుస్తుంది.ప్రభుత్వం విద్యార్థుల కోసం సొంత పాఠశాల భవనం నిర్మించి, అన్ని సౌకర్యాలు కల్పించాలని ఉచితంగా ఉన్నత విద్య కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తుంది. ప్రభుత్వ భవనం పది కాలాలపాటు మన్నికగా ఉండాల్సిన నిర్మాణాలు మూణ్నాళ్ల ముచ్చటగా మిగిలిపోతున్నాయి.అధికారుల పర్యవేక్షణ లోపం, గుత్తేదారుల ఇష్టారాజ్యం వెరసి నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం వలన మూణ్నాళ్ల లోనే భవనాలు పగుళ్ళు ఏర్పడుతున్నాయి.విద్య తోనే కుటుంబం, గ్రామం, పట్టణం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని భావించిన గత ప్రభుత్వం ప్రతి మండలానికి ప్రభుత్వ బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలను నిర్మించాలని సదుద్దేశంతో మండలానికి ఒక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నిర్మాణాలకు ఆదేశించింది విదితమే. మే 20, 2021 వ సంవత్సరంలో పాలక వీడు మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు అప్పటి హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి , జిల్లా,మండల ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. 3.50 కోట్ల రూపాయలు వెచ్చించి, దాదాపుగా రెండున్నర సంవత్సరాలు కట్టుబడి చేసి అక్టోబర్ 5,2023 న ప్రాంభోత్సవం చేశారు.

**నాన్యత లేని నిర్మాణం నాలుగేళ్లైనా ఉండేనా?**

నాన్యత లేని నిర్మాణం నాలుగేళ్లైనా ఉండేనా? అన్న చందంగా నిర్మాణం జరిగి మూడేళ్లు కూడా కాలేదు బిల్డింగ్ ఎక్కడ చూసినా పగుళ్ళు, ఊడి పోయిన గోడ పెచ్చులు, కూలిపోతున్న గోడలు, రెండు అంతస్తుల పైన ఉన్న పిట్ట గోడ కూలి క్రింద పడింది.నాసిరకం మెటీరియల్ తో తక్కువ సిమెంట్, ఎక్కువ ఇసుకతో నిర్మాణం చేసిన విధానం కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది. గోడ పెచ్చులు ఊడిన దగ్గర రుద్దితే ఇసుక రాలు తున్నది అంటే ఎంత మేర నాసిరకం మెటీరియల్ వాడారో అర్థం అవుతోంది. నిర్మాణానికి వాడాల్సిన నాణ్యత ప్రమాణాలు ఇసుక,సిమెంటు,ఇటుక పాటించకపోవడం, ఒకెత్తైతే పనులను ఎంతో మన్నికతో చేయించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు గుత్తేదారులు ఇచ్చే పర్సంటేజీలకు కక్కుర్తి పడుతూ నాణ్యతను గాలికొదిలేసారని, దీంతో లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు నాసిరకంగా సాగి నేడు పగుళ్ల చాటున దాగిన కస్తూర్బా పాఠశాల భవనంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అభివృద్ధి మాటున అవినీతి అంటూ జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు ఎవ్వరు ప్రశ్నించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందందని పలువురు ఆరోపిస్తున్నారు.



**అధికారుల పర్యవేక్షణ లోపం..**

అభివృద్ధి పనులను దగ్గరుండి ఎంతో మన్నిక తో చేయాల్సిన సంబంధించిన అధికారులు పాఠశాల భవనం చేపట్టిన పనుల వద్దకు చుట్టం చూపుగా వచ్చి పోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షలాది రూపాయల తో చేపట్టిన పనులకు గుత్తేదారులు ఇచ్చే పర్సంటేజీలకు కక్కుర్తి పడుతూ పనులను పర్యవేక్షించాల్సింది పోయి ఇటువైపు కన్నెత్తి చూడ లేదన్న విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.నిబంధనలు తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా ఆ పనులకు నాణ్యత లేకుండా కట్టిన కాంట్రాక్టర్ సహకరించిన అధికారులపై కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిర్లక్ష్య ధోరణిలో నాణ్యత లోపంగా పాలకీడు మండల కేంద్రంలో నిర్మించిన కస్తూర్బా బాలికల విద్యాలయం ను జిల్లా ఉన్నతాధికారులు సందర్శించి, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అంచనా వేసి తగు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.విద్యార్థులు, స్టాఫ్ అంతా కలిపి దాదాపుగా 350 మంది ఉంటున్న ఈ రెండు అంతస్తుల బిల్డింగ్ ను, కాంట్రాక్టర్ ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు నీళ్లు ఒదిలిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

**రాజాపేట, జూలై 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో భాగంగా జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోగుల జశ్వంత్, మాజీ ఫోరం సర్పంచుల ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నరసింహులు మర్ల నాగరాజు, మండల సోషల్ మీడియా అధ్యక్షులు గంధమల్ల సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు వీరేశం సీనియర్ నాయకులు హరినాథ్ హరినాథ్ బొంగొని ఉప్పలయ్య, మాజీ సర్పంచ్లు గోపిరెడ్డి,కనకయ్య ధర్మేందర్ సింగ్, నర్సిరెడ్డి ఉప సర్పంచ్ రాజు,అభిదు, వెంకటేశ్వర్ రెడ్డి రాములు నాయక్ లక్ష్మణ్ నాయక్ గన్యా నాయక్ సోమలింగం వరుణ్ రమేష్ సకినాల ఉపేందర్ అంబా బాయ్ రమేష్ ఎర్రగోగుల చంద్రయ్య అశోక్ కోయ బాలరాజు సగ్గు ఆంజనేయులు వెంకటేశం పెద్ద వెంకటేష్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి అదృశ్యం


క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, జూలై 20: హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస కాలనీలో నివాసముంటున్న వల్లవోజు నర్సింగ్‌రావు (42) అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, నర్సింగ్‌రావుకు మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన ఆచూకీ తెలిసిన వారు వెంటనే హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 8712662640, 8712662301, 8712579299.



# వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చేనేత కార్మికుల రుణమాఫీ చేయించా

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చేనేత సహకార సొసైటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**




**మునుగోడు క్రైమ్ మిర్రర్:** చేనేత కార్మికులకు ప్రభుత్వానికి వారధి లాగా చేనేత సహకార సంఘాలు పనిచేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మునుగోడు చేనేత సహకార సంఘం ఉత్పత్తి క్రయవిక్రయ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకి పాలకమండలి సభ్యులు ఘనస్వాగతం పలికి సన్మానించారు.మునుగోడు నియోజకవర్గం చేనేత పనికి, చేనేత కార్మికులకు పెట్టింది పేరని మర మగ్గాలు వచ్చిన తర్వాత చేనేత కార్మికుల జీవనాలు కొంత అస్తవ్యంగా తయారయ్యి, పని దొరకడం లేదని దొరికిన పనికి సరైన ఉపాధి రావట్లేదని ఆవేదన చెందారు..తాను రాజకీయాలలోకి రాకముసుపే వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేత కార్మికులకు రుణమాఫీ చేయించానని గుర్తు చేశారు.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాల పాలకవర్గ సభ్యులతో మాట్లాడి చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విడతల వారీగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ప్రమాణస్వీకారం చేసిన వారిలో అధ్యక్షులు అవ్వారు భాస్కర్, ఉపాధ్యక్షురాలు మిరియాల సుభద్ర, ప్రధాన కార్యదర్శి రావిరాల కుమారస్వామి ,కోశాధికారి గంజి నరేందర్,డైరెక్టర్ లుగా కర్నాటి రాజు, బొల్ల చంద్రకళ, మిరియాల మధుకర్, చెరిపెల్లి యాదగిరి, చిలుకూరి మధు లు ప్రమాణస్వీకారం చేశారు.నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన పాలకమండలికి పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అధ్యక్షుడు అవ్వారు భాస్కర్ తెలిపారు..డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,అధికారులు,సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి ఓ ప్రత్యేక గుర్తింపు..!!

- గుర్తింపు కార్డులు అందుకున్న ఎంపీపీఎస్ విద్యార్థులు
- ఐడీ కార్డులతో చిన్నారుల భద్రతకు భరోసా : ప్రధానోపాధ్యాయులు మేకల ఎర్రయ్య
- విద్యతో పాటు భద్రతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ పాఠశాల



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, బాధ్యతాభావాన్ని పెంపొందించడంతో పాటు పాఠశాల నిర్వహణను మరింత సమర్థవంతంగా కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల ఎర్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో ప్రతి విద్యార్థికి గుర్తింపు కార్డు ఎంతో అవసరమని అన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఐడీ కార్డును ధరించడం వల్ల విద్యార్థుల గుర్తింపు సులభతరం అవుతుందని, అత్యవసర పరిస్థితుల్లో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యంతో త్వరగా సంప్రదించడానికి వీలు కలుగుతుందని వివరించారు. అలాగే విద్యార్థులు తమ గుర్తింపు కార్డులను జాగ్రత్తగా భద్రపరచుకుని ప్రతిరోజూ పాఠశాలకు ధరించి రావాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధితో పాటు వారి భద్రతకు కూడా ప్రభుత్వం, విద్యాశాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రకాశ్, నాగరాజు, త్రివేణి, రమ్యశ్రీ విద్యార్థులకు గుర్తింపు కార్డులను అందజేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఐడీ కార్డులను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోగొట్టుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదినం... గుండాలలో బీఆర్ఎస్ శ్రేణుల ఘనంగా సంబరాలు

- గుండాల మండలంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు
- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సందడి -- కేక్ కట్ చేసి దీర్ఘాయుష్షు కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు

**గుండాల, జూలై 20 క్రైమ్ మిర్రర్:** ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలను గుండాల మండలంలో సోమవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేసి ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా బూడిద బిక్షమయ్య గౌడ్ గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మందాడి రామకృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి గడ్డమీద పాండరి గ్రామ శాఖ అధ్యక్షులు గిరికత్తుల శ్రీనివాస్ మహోదయ్ నాగలి రమేష్ ఆవుల శివకుమార్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హామీలన్నీ గాలికే... రైతుల్ని గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం!

**గుండాలలో బీఆర్ఎస్ ఘాటు విమర్శలు -- "అభివృద్ధి ఎక్కడ?.. కక్షసాధింపే కాంగ్రెస్ పాలన!"**



**గుండాల, జూలై 20(క్రైమ్ మిర్రర్):** ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు గుండాల మండలంలో రాజకీయ వేడిని రగిలించాయి. ఈ సందర్భంగా మాట్లాడిన బీఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మందాడి రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క ప్రధాన హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. రైతులు వర్షాభావంతో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని, యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.కాళేశ్వరం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆంధ్రప్రదేశ్‌కు నీరు తరలిపోతున్నా ప్రభుత్వం మౌనం పాటిస్తోందని ఆరోపించారు.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మూడు సంవత్సరాల్లో నియోజకవర్గానికి తీసుకొచ్చిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అనేక బీటీ రోడ్లు నిర్మించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుండాల మండలంలో ఒక్క కొత్త బీటీ రోడ్డు కూడా వేయలేదని విమర్శించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో కాంగ్రెస్ నాయకుల పెత్తనం పెరిగిపోయిందని, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధుల పనులు చేయొద్దంటూ అధికారులను ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు. గుండాల మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులకు మాత్రమే నిధులు కేటాయించి, బీఆర్ఎస్ సర్పంచులపై రాజకీయ కక్షసాధింపు కొనసాగుతోందని మండిపడ్డారు. "ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రచారాలతో కాలం గడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైందని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, తగిన సమయంలో తీర్పు ఇస్తారని" మందాడి రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్, మాదరబోయిన రాములు, నాగెల్లి రమేష్, గద్దమీది పాండరి, పలువురు సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జన విజ్ఞాన వేదిక(జెవివి)సభ్యత్వ నమోదు ప్రారంభం







**చండూరు:** జన విజ్ఞాన వేదిక(జేవివి) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం చండూరులో ఆ వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చేపట్టగా మున్సిపల్ ఛైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల అధినేత డా.కోడి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్, సన్‌షైన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, గీతా విద్యాలయం కరస్పాండెంట్ పోలోజు నర్సింహాచారి సభ్యత్వాలు స్వీకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవిజ్ఞానం ద్వారా మూఢ విశ్వాసాలను , ఛాందస భావాలను అరికట్టడంలో జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. వివిధ రంగాలలో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని శాస్త్ర పరిశోధనలను ప్రోత్సహించడం చేస్తుందని కొనియాడారు. విద్యార్థులలో వివిధ కార్యక్రమాల ద్వారా వైజ్ఞానిక విద్యను ప్రోత్సహిస్తూ మూఢ నమ్మకాలను దూరం చేస్తూ సంకేతికతకు దగ్గర చేస్తుందని తెలిపారు.వేదిక రాష్ట్ర నాయకుడు వద్దిరెడ్డి చంద్రభశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏటా చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న విద్యా నైపుణ్యాలను వెలికి తీస్తుందన్నారు. జనవిజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదును అందరు జయప్రదం చేయాలని కోరారు. ఈ రోజు సభ్యత్వాలు తీసుకున్నవారిలో పలువురు విద్యావేత్తలు ఉన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం మరికొన్ని రోజుల పాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల ఇన్‌ఛార్జి రాపోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ అండ్ హెల్త్ కాలనీలో బోనాల సంబరాలు..

**ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, జూలై 20:** బోనాల పండుగ సందర్భంగా బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మెడికల్ అండ్ హెల్త్ కాలనీలో సోమవారం ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఫలహార బండి ఊరేగింపులో పాల్గొని భక్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనస్థలి పురం డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, నిర్వాహకులు అఖిలేష్ గౌడ్, సుజనా, కాలనీ సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కర్నే ప్రభాకర్ అభిమానులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కర్నే ప్రభాకర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచకొండ రవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కర్నె ప్రభాకర్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొంశం కృష్ణ,గుండమల్ల సతీష్ కుమార్ ,రాసాల వెంకటేష్ ,ఏర్పుల అంజమ్మ, శికిలమెట్ల ప్రభాకర్,డాక్టర్ లింగస్వామి,చిలువేరు వెంకులు,సోమనబోయిన కృష్ణకుమార్, చిలువేరు సైదులు,పానుగోతు పాండు రంగనాయక్, జనగాం నర్సింహ్మ,పానుగోతు తరుణ్ నాయక్ ,చిలువేరు వెంకటేష్ ,గొల్లురి శ్రీశైలం,కొల్లురి నవీన్,చిలకం శివ,మందుగుల సాయి,జనగాం రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మండలం ధోనిపాముల గ్రామంలో ధోని పాముల నుండి వయా నేర్మట, కొండాపురం, కొంపల్లి గ్రామం వరకు 37 కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో 13 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులకు మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కరాటే ఆత్మరక్షణతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది

### ఎండీఆర్ ఫౌండేషన్ అధినేత మాద్రి పృథ్వీరాజ్




**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 20:** కరాటే అనేది కేవలం పోరాట విద్య మాత్రమే కాదని, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఆత్మరక్షణను నేర్పించే జీవన విధానమని ఎండీఆర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు మాద్రి పృథ్వీరాజ్ అన్నారు. పటాన్‌చెరు జెడ్పీహెచ్ఎస్ (బాలుర) పాఠశాలలో నిర్వహించిన తేజా బుడోకాన్ కరాటే డోజోస్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నేటి పరిస్థితుల్లో చిన్నారులు, ముఖ్యంగా బాలికలు, మహిళలు ఆత్మరక్షణ విద్యను తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కరాటే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. గతంలో ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు, యువతులు, చిన్నారుల కోసం నిర్వహించిన సెల్ఫ్ డిఫెన్స్ అవగాహన కార్యక్రమాన్ని గుర్తు చేస్తూ, ప్రతి కుటుంబం తమ పిల్లలకు కనీసం ఒక ఆత్మరక్షణ విద్యను నేర్పించాలని పిలుపునిచ్చారు. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాద్రి పృథ్వీరాజ్, భవిష్యత్తులో వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పటాన్‌చెరు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# డబల్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూరు(ఎం),జూలై20/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో డబుల్ రోడ్డు ఒక కోటి 70 లక్షల నిధులతో పాటు అదనంగా స్థానిక హై స్కూల్ నుండి శివాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా మూడు ఫీట్ల వెడల్పుతో మొత్తం 18 ఫీట్ల వెడల్పుతో నూతన సిసి రోడ్డు ఎలాంటి డివైడర్ లేకుండా నిర్మిస్తున్న రోడ్డు కోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సుమారు 80 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ పనులను స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.రోడ్డు నిర్మాణం కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్,బీర్ల ఫౌండేషన్ మండల ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్,బీసీ సెల్ మండలాధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్,కిసాన్ సెల్ అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి,మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు,స్థానిక వార్డు మెంబర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ

- ఎల్-నినోపై ముందస్తు సమీక్ష, నీటి సంరక్షణకు ప్రాధాన్యం
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి, అన్ని శాఖల సమన్వయంతో కార్యాచరణ
- రైతులకు విస్తృత అవగాహన, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కంటింజెన్సీ ప్లాన్ ఆవిష్కరణ, 'జలసిరి' పోస్టర్ల విడుదల
- వర్షాభావాన్ని ఎదుర్కొనే చర్యలు, ఎల్-నినో ప్రభావం తగ్గింపే లక్ష్యం
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి వివేక్ వెంకటస్వామి

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 20:** ఎల్-నినో ప్రభావంతో తలెత్తే ప్రతికూల పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. లోటు వర్షపాతం, నీటి కొరత, పంటలపై ప్రతికూల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి, తాగునీరు, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. రైతులు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు, అంతర్ పంటల సాగుపై దృష్టి సారించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమైన నీటితో నాలుగు ఎకరాల ఆయిల్‌పామ్ లేదా ఎనిమిది ఎకరాల కంది పంట సాగు చేయవచ్చని పేర్కొంటూ, రైతులకు వీడియోలు, రీల్స్, కళాజాతాలు, నాటకాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకుంటే పంటల మార్పిడిపై రైతులు మరింత ఆసక్తి చూపుతారని అన్నారు. నీటి వృథాను అరికట్టడం, బోర్‌వెల్‌ల రీచార్జ్, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి సరఫరా, పశువులకు మేత అందుబాటులో ఉంచడం, సీజనల్ వ్యాధుల నివారణకు ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రత్యేక ప్రధాన




కార్యదర్శి ఎ. వాణి ప్రసాద్ మాట్లాడుతూ, ఎల్-నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రభుత్వం అన్ని శాఖలను సమాయత్తం చేస్తోందన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించడమే ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక లక్ష్యమని తెలిపారు. అనంతరం మంత్రి “జలసిరి” ప్రచార పోస్టర్లు, జిల్లా కంటింజెన్సీ ప్లాన్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు వర్షపాత పరిస్థితులు, పంటల సాగు, భూగర్భ జలాల స్థితి, నీటి లభ్యత, తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సంజీవరెడ్డి, మాణిక్‌రావు, సునీతా లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం : జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

- ప్రజాదివాస్‌లో వినతులు స్వీకరించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్
- ప్రతి ఫిర్యాదుపై పారదర్శక విచారణకు అధికారులకు ఆదేశాలు
- ప్రజాదివాస్‌లో 13 ఫిర్యాదులు స్వీకరణ, తక్షణ చర్యలకు ఆదేశం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం అందించి, పోలీస్ సేవలను మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 13 ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ, ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడారు. ఫిర్యాదులపై చట్టబద్ధంగా, వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి భయం, సంకోచం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఎలాంటి



పైరవీలు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం చేయడం, శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు సత్వర, పారదర్శక, నాణ్యమైన సేవలు అందించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పోలీస్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి స్వాగతం పలికిన

### మ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల నుండి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయము లో జరిగే సమావేశానికి వెళ్తున్న మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని చిట్యాల లో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆపి శాలువా, బొకేతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పోకల దేవదాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# వరుసగా ఐదో అంతర్జాతీయ గౌరవ పురస్కారం అందుకున్న డా. కపిల్ కుమార్ అగర్వాల్




**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, జూలై 20:** సమాజ సేవను జీవిత ధ్యేయంగా తీసుకుని నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్‌కు ప్రతిష్టాత్మకమైన "ది ప్రైడ్ ఆఫ్ గ్లోబల్ ఐకాన్ అవార్డ్--2026" ను ప్రదానం చేశారు. ఈ అవార్డు ఆయన అందుకున్న వరుసగా ఐదో అంతర్జాతీయ గౌరవ పురస్కారంగా నిలిచింది. డా. కపిల్ కుమార్ అగర్వాల్‌కు ఇప్పటికే గౌరవ డాక్టరేట్, స్వర్ణ నంది అవార్డు, డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డుతో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి. తాజాగా అందుకున్న ఈ అవార్డు ఆయన సమాజ సేవకు మరో విశిష్ట గుర్తింపుగా భావిస్తున్నారు. అనాథ పిల్లలు, వృద్ధాశ్రమాలు, దివ్యాంగులు, నిరుపేదల సంక్షేమం కోసం అన్నదానం, సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న డా. కపిల్ కుమార్ అగర్వాల్‌కు ఈ గౌరవం లభించడం పట్ల కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు, దాతలు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా "మానవ సేవే మాధవ సేవ" అనే లక్ష్యంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

# గోకుల్‌నగర్‌లో ఆగస్టు 19న యాదవ సంఘం కళ్యాణ మండపం ప్రారంభం

- రూ. 4 కోట్లతో నిర్మించిన ఫంక్షన్ హాల్ నిర్మాణం
- పేదలకు అందుబాటులో కళ్యాణ మండపాలు
- "పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో శుభకార్యాలు
- నిర్వహించుకునేలా నియోజకవర్గవ్యాప్తంగా ఆధునిక కళ్యాణ మండపాలను నిర్మిస్తున్నాం." --- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 20:** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని గోకుల్‌నగర్‌లో రూ.4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన యాదవ సంఘం కళ్యాణ మండపాన్ని ఆగస్టు 19న ప్రారంభించనున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం మాజీ ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం ప్రతినిధులు, బల్దియా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఫంక్షన్ హాల్‌ను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వివాహాలు, శుభకార్యాలు నిర్వహించుకునేలా నియోజకవర్గ వ్యాప్తంగా ఆధునిక సౌకర్యాలతో కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా పటాన్‌చెరు పట్టణంలోని యాదవ సంఘం కోసం అన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక కళ్యాణ మండపాన్ని నిర్మించినట్లు తెలిపారు. యాదవ సంఘం సభ్యుల అభిప్రాయాలకు అనుగుణంగా ఆగస్టు 19న ఈ కళ్యాణ మండపాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డీఈ కృష్ణవేణి, యాదవ సంఘం అధ్యక్షుడు దేవయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ?10,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు**




**సంస్థాన్ నారాయణపురం, జూలై 20(క్రైమ్ మిర్రర్):** పెండింగ్‌లో ఉన్న ?10,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నారాయణపురం మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం నారాయణపురం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలన్నింటినీ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్కాలర్‌షిప్ సమస్యపై మౌనం వీడి అసెంబ్లీలో విద్యార్థుల తరపున గట్టిగా మాట్లాడాలని కోరారు. మంత్రి పదవిపై చూపుతున్న ఆసక్తితో పాటు విద్యార్థుల సమస్యల పరిష్కారంపైనా అదే స్థాయిలో చొరవ చూపాలని, స్కాలర్‌షిప్ బకాయిల విడుదల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, నారాయణపురం మండలంలోని విద్యార్థుల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ధర్నా అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్,జిల్లా కమిటీ సురివి అరవింద్, ఎస్ఎఫ్ఐ నారాయణపురం మండల కార్యదర్శిజింకల సాయి,. మధు వరుణ్,చరణ్, ఎస్.కె హలీమ్ ,మేఘన ,కల్పన తదితరులు పాల్గొన్నారు



# కొత్తపేటలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధికార ప్రతినిధి లావణ్యకు ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, జూలై 20;** రంగారెడ్డి జిల్లా బీజేపీ అర్బన్ మహిళా మోర్చా అధికార ప్రతినిధిగా నూతనంగా నియమితులైన సరికొండ లావణ్యకు కొత్తపేట డివిజన్ బీజేపీ కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకోటి పవన్ కుమార్ మాట్లాడుతూ, పార్టీ తమపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని, మహిళా మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే మహిళలను పార్టీ కార్యకలాపాల్లో మరింత చురుకుగా భాగస్వామ్యం చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శి వగ్గుల సుందర్ నారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు కాట విజయ గౌడ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, అశ్విన్ సింగ్, తిరుమల, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ సంఘం ఆత్మకూరు(ఎం) మండల శాఖ కార్యవర్గం సమావేశం

**ఆత్మకూరు(ఎం),జూలై20/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మెటేషన్ హాల్ ఆవరణలో సీనియర్ సిటిజన్ సంఘం ఆత్మకూరు(ఎం) మండల శాఖ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై సంఘ కార్యక్రమాలపై మార్గదర్శనం చేశారు. సమావేశంలో ఎలగందుల నర్సమ్మ కుటుంబ సమస్య (కొడుకులతో ఏర్పడిన వివాదం)పై జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్ సమక్షంలో చర్చించి, పరస్పర అంగీకారంతో పంచాయతీ తీర్మానం చేయడం జరిగింది. అలాగే సీనియర్ సిటిజన్ సభ్యులకు సభ్యత్వ (మెంబర్షిప్) గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్ సంఘానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, గ్రామ కమిటీ మరియు మండల కమిటీ అధికారికంగా కోరిన వెంటనే సంఘ కార్యకలాపాల కోసం స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆత్మకూరు గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: సామ నర్సిరెడ్డి;ఉపాధ్యక్షుడు: బోడ యాదగిరి;కార్యదర్శి: మజ్జిగ నర్సయ్య;కోశాధికారి: జక్క శివారెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్ మాట్లాడుతూ, వృద్ధుల సమస్యలను గ్రామస్థాయి నుంచే గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి గ్రామ కమిటీ చురుకుగా పనిచేయాలని, సీనియర్ సిటిజన్ల సంక్షేమమే సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు.



## ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా గానగపూర్ లో ప్రత్యేక పూజలు



**ఆత్మకూరు(ఎం),జూలై20/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా గానగపూర్ లో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

## బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా దయ్యాల కుమారస్వామి నియామకం

**శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు(ఎం)మండల బిజెపి నాయకులు**



**ఆత్మకూరు(ఎం),జూలై20/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులుగా నియమితులైన ఆత్మకూరు (ఎం) మండలం పారుపల్లి గ్రామానికి చెందిన దయ్యాల కుమారస్వామికి ఆత్మకూరు (ఎం) మండల బిజెపి నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కుమారస్వామి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధుడు ఆత్మహత్య

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం, వెలిమినేడు గ్రామంలోని తన నివాసంలో, నీలా పాండురయ్య, తండ్రి లింగయ్య, వయస్సు 70 సంవత్సరాలు, కులం ఆర్యవైశ్య గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలు మరియు అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది, 20-07-2026 తేదీన ఉదయం 7:00 గంటల సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి పెద్ద కుమారుడు నీలా వెంకటరావు ప్రసాద్ (47 సంవత్సరాలు) ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ రవికుమార్ తెలిపారు



## మన్సూరాబాద్ లో కాలీ బిందెలతో రోడ్డెక్కిన వీకర్ సెక్షన్ కాలనీ వాసులు

**తాగునీటి సమస్యపై మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి ఆగ్రహం..**

**అధికారులకు తక్షణ చర్యల ఆదేశాల డిమాండ్**



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, జూలై 20:** ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని, అలాంటి కనీస అవసరానికే ప్రజలు కాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన తెలపాల్సిన పరిస్థితి ఏర్పడడం అధికారుల వైఫల్యానికి నిదర్శనమని మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి విమర్శించారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే కాలనీని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఇంటి బోర్లు పూర్తిగా ఎండిపోవడంతో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోరుతూ మహిళలు, స్థానికులు కాళీ బిందెలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరా చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రజలు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎవీఓఎడీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, అత్యవసరంగా వాటర్ ట్యాంకర్లను పంపించడంతో పాటు తగినంత తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే తన హయాంలో 2013లో రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రస్తుతం నిరుపయోగంగా మారడం బాధాకరమన్నారు. ఆ ప్లాంట్‌ను వెంటనే పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.మన్సూరాబాద్ డివిజన్‌లో పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్న ఆయన, పనిచేయని పవర్ బోర్లు, హ్యాండ్ పంపులను వెంటనే మరమ్మతులు చేసి, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాసాని అశోక్ యాదవ్, పరమేష్ యాదవ్, గోనెల స్వామి, మల్లేష్, యాదగిరి, రాములు, రాజశేఖర్ రెడ్డి, చందర్, వనమ్మ, దమయంతి, ప్రేమలత, లక్ష్మి, అరుణ, ప్రభావతి, జ్యోతి తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కొల్లూరు జడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

**పాఠశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి**


**బీఆర్ఎస్ నాయకుడు భానోత్ కోటేష్ నాయక్**




**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 20:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని కొల్లూరు 2 బీహెచ్‌కే ఫేజ్-2 కేసీఆర్ కాలనీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను వెంటనే తీర్చి, నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని బీఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు భానోత్ కోటేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు వెయ్యికి పైగా విద్యార్థులు చదువుతున్నప్పటికీ ప్రస్తుతం కేవలం 18 మంది ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరో 21 మంది ఉపాధ్యాయులను నియమించాల్సిన అవసరం ఉందని, ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యాబోధనకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్‌తో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేసి, నాణ్యమైన విద్యకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని భానోత్ కోటేష్ నాయక్ కోరారు.

## మట్టిని తరలించిన వారిపై చర్యలు తీసుకోండి

**ఉద్యమకారుల సంఘం మండలాధ్యక్షుడు జగన్ రెడ్డి.**



**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** అనుమతులకు విరుద్ధంగా నిబంధనలను అతిక్రమించి చెరువు మట్టిని తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మలిదశ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు పోచారం జగన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు.మండల పరిధిలోని కొత్తపేట గ్రామ కోనయ చెరువు సర్వేనెంబర్ 16 నుంచి నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలపై సంబంధిత ఇరిగేషన్ శాఖ డిఈకి సోమవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు విలేకరులకు ఓ ప్రకటనలో తెలిపారు.మైనింగ్ శాఖ నుంచి 3500.000 మెట్రిక్ టన్నులు అనుమతి పొంది, నిబంధనలను ఉల్లంఘించి అంతకన్నా నాలుగు రెట్ల ఎక్కువ మట్టిని తీసుకుపోయిన కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువులో నుంచి భారీ యంత్రాలతో మట్టిని తోడినందుకు ఉనికిని కోల్పోయిందని, చుట్టుప్రక్కల రైతుల బోరుబావులు అడుగంటి పోయావని వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి,అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.సంబంధిత అధికారులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఈగల్ టీం తనిఖీలు -- ప్రజలకు అవగాహన కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** పిల్లిగుండ్ల, పొద్దుటూరు గ్రామాల్లో మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా ఈగల్ టీం సభ్యులతో కలిసి ఎస్ఐ పద్మ విస్తృత తనిఖీలు నిర్వహించారు. గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, పాన్ షాపులను పరిశీలించి నిషేధిత మాదక పదార్థాల విక్రయాలు జరగకుండా వ్యాపారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పిల్లిగుండ్ల గ్రామ చౌరస్తాలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైన్ స్నాచింగ్‌ల నివారణ, చిన్నారుల భద్రత, సైబర్ నేరాలపై అప్రమత్తత, రోడ్డు భద్రతా నియమాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ యువత వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా, నిషేధిత పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే నేరాలను పూర్తిగా నియంత్రించగలమని, ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను పాటిస్తూ సమాజ రక్షణలో భాగస్వాములు కావాలని ఎస్ఐ పద్మ గారు తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.

**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు.**



**క్రైమ్ మిర్రర్ (కోరుట్ల )జూలై 20.** కోరుట్ల పట్టణ 9వ వార్డులో 3 లక్షల 50 వేల రూపాయలు నిధులతో నిర్మించబోయే డ్రైనేజీ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు విచ్చేసి స్థానిక వార్డు కౌన్సిలర్ ఎడ్ల జలజ రమేష్ లతో కలిసి టెంకాయ కొట్టి భూమి పూజ చేపట్టారు అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు పట్టణంలోనే ప్రతి వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ స్థానిక వార్డు కౌన్సిలర్ జలజ రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లకు వచ్చిన( తెలంగాణ రక్షణ సేన ) అధ్యక్షురాలు శ్రీమతి కవిత గడి బురుజుల అంశంపై మౌనం ఎందుకు

**క్రైమ్ మిర్రర్ (కోరుట్ల )జూలై 20:** కోరుట్ల నియోజకవర్గంలోని కావేరి గార్డెన్‌లో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభకు హాజరైన తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత కోరుట్ల ప్రజలకు అత్యంత కీలకమైన గడి బురుజుల పరిరక్షణ, వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ (వి ఎల్ టి ) రద్దు, ప్రజా ఆస్తుల సంరక్షణ వంటి అంశాలపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం కోరుట్ల ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది. అభివృద్ధి గురించి మాట్లాడినప్పటికీ, కోరుట్లలో లక్షకు పైగా జనాభా ఉన్నా ప్రజలకు ఉపయోగపడే ఒక్క మున్సిపల్ పార్క్ కూడా లేకపోవడం, ఒక ఆధునిక కూరగాయల మార్కెట్ కూడా లేకపోవడం వంటి మౌలిక సమస్యలను ప్రస్తావించకపోవడం బాధాకరం. ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే అభివృద్ధి గురించి కాకుండా మాటలకే పరిమితమవడం ప్రజలను నిరాశపరిచింది. గడి బురుజుల పరిరక్షణ ఉద్యమం ఒక రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు. ఇది కోరుట్ల ప్రజల ఆత్మగౌరవానికి, చారిత్రక వారసత్వానికి సంబంధించిన ప్రజా ఉద్యమం. అఖిలపక్ష ప్రజాసంఘాలు, సామాజిక సంస్థలు ఈ ఉద్యమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నాయి. ప్రజా సమస్యలపై స్పందించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత. గడి బురుజుల పరిరక్షణ, (వి ఎల్ టి )రద్దు, ప్రజా ఆస్తుల సంరక్షణ, మున్సిపల్ పార్క్, కూరగాయల మార్కెట్ వంటి ప్రజా అవసరాలపై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం కోరుట్ల ప్రజల్లో నిరాశను కలిగించింది. కోరుట్ల ప్రజలు తమ సమస్యలపై ఎవరు మాట్లాడుతున్నారు, ఎవరు మౌనం పాటిస్తున్నారు అనే విషయాన్ని గమనిస్తున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం కృషి చేసే నాయకత్వానికే ప్రజలు ఆదరణ ఇస్తారు. గడి బురుజుల పరిరక్షణ, (వి ఎల్ టి) రద్దు, ప్రజా ఆస్తుల సంరక్షణతో పాటు కోరుట్లకు మున్సిపల్ పార్క్, కూరగాయల మార్కెట్ వంటి ప్రజా సౌకర్యాలు ఏర్పాటు అయ్యే వరకు గడి బురుజుల పరిరక్షణ కమిటీ మరియు అఖిలపక్ష ప్రజాసంఘాల పోరాటం నిరంతరం కొనసాగుతుంది. కోరుట్ల ప్రజలందరూ ఐక్యంగా ఈ ఉద్యమానికి అండగా నిలవాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాం. గడి బురుజుల పరిరక్షణ కమిటీ కోరుట్ల అధ్యక్షులు. ఎం.డి. ముజాహిద్. గౌరవ అధ్యక్షులు. చెన్న విశ్వనాథం. ప్రధాన కార్యదర్శి. తుమ్మలపల్లి శ్రీనివాస్ బాబు. డాక్టర్ పేట భాస్కర్ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు. సిపిఎంఎల్. జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా భూమేశ్వర్. సిపిఐ నేత సుతారి రాములు. టిడిపి నాయకులు పోతని సత్యం. సిపిఎం పట్టణ అధ్యక్షుడు కుంచె శంకర్, బి. ఆర్. ఎస్. సీనియర్ నాయకులు భూపెల్లి నాగేశ్వరరావు. ఎన్ఎచ్ఎఫ్ అధ్యక్షుడు షాహెద్ మహ్మద్ షేక్. శనిగారపు రాజేష్. కృష్ణంరాజు. బెక్కం అశోక్ ముజీబుర్ రెహమాన్..అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు మరియు కోరుట్ల ప్రజలు.






## న్యాయవాద వృత్తిలో ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి విశిష్ట సేవలు అందించాలి

**ఎస్ఐ పాండు**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 20(క్రైమ్ మిర్రర్ ):** ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ (ఏఐబిఈ)లో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా నారాయణపురం మండలం, అల్లందేవిచెరువు గ్రామానికి చెందిన ఉప్పలపెల్లి బాలు ని నారాయణపురం మండల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నారాయణపురం మండల ఎస్ఐ పాండు మాట్లాడుతూ, కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయం మరెన్నో విజయాలకు నాంది కావాలని ఆకాంక్షించారు. అలాగే న్యాయవాద వృత్తిలో ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి విశిష్ట సేవలు అందించాలని అభినందించారు.

ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ పాల్గొని బాలు కి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు పాల్గొని ఆయన విజయాన్ని అభినందించారు.

ఈ సందర్భంగా ఉప్పలపెల్లి బాలు మాట్లాడుతూ, తనను సన్మానించి ప్రోత్సహించిన నారాయణపురం మండల ఎస్ఐ పాండు సార్ కి, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ కి, నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనగాం గ్రామ ఎంపీటీసీ గడ్డం పెంటయ్య, గుడిమల్కాపురం గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయ శ్రీరాములు, కుర్మతి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల బ్రాహ్మణ సంఘ అధ్యక్షుని గా భరద్వాజ్ శర్మ



**క్రైమ్ మిర్రర్ (కోరుట్ల )జూలై 20.** కోరుట్ల పట్టణం లోని స్థానిక ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన బ్రాహ్మణ సంఘ సభ్యుల సమావేశం లో సంఘ అధ్యక్షునిగా ఎన్నికల పరిశీలకులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, పాలెపు రామకృష్ణ శర్మ ల ఆధ్వర్యంలో పట్టణ పురోహితులు మహాదేవస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు పాలెపు కార్తీక్ భరద్వాజ శర్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ నూతన కార్యవర్గం రెండు సంవత్సరాల కాలానికి పని చేస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో సంఘ అభివృద్ధికి పాటుపడుతానని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫణీంద్ర శర్మ, రమేష్ శర్మ, కిషన్ శర్మ, శ్రీధర్ శర్మ, నితిన్, అరుణ్ శర్మ, రంగాచార్య, పూర్ణ చందర్, అశోక్ రావు, దివాకర్, యశస్వి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.